# ధర్మసందేహం

శ్రీ కోటమర్తి
వెంకటరమణమూర్తి

[అంతఃపురాల్లో చలవపందిళ్లు వేయించుకు పట్టు పరుపులమీద పవళించే— తాపోపశమన రాయుళ్ళకే యుక్తాయుక్తం లేకుండా అహంకారం ఆవేశిస్తూంటే... ఎండకి యెండీ, వానకి తడిసి, జారిపోతూన్న జవసత్వాల్ని కూడదీసుకుంటూ; దిగదీసే ఆకలిమంటలో ఆఖరిముద్దకి కామందుల కఠిన కబళంకోసం అల్లాడే దైనందిన బికారి జీవులగతి యేంగావాలి...???అడుగుతే—అది వాళ్ళఅనర్థం! ఇది నా యిచ్ఛావిలాసం! అంటారా...యిదేనా ధర్మపన్నం...? ఇక చదవండి]

వెంకటేశం, వంశం—తరతరాలునుంచీ న్యాయస్థానాల్లో ధర్మమూర్తులుగా పనిచేసినదే—

ధర్మాధర్మ విచక్షణ చెయ్యవలసివస్తే; వీరివంశంలోనివారినే ముందు ఎన్నుకోవాలి! ... అంటే! ఇంకోమాటైనా రెండోపక్షమన్నమాటే—

అలాంటి వంశంలో వెంకటేశం—మణిపూసలాపుట్టుగొచ్చి నాలాంటివాళ్ళనో ధర్మసందేహానికి గురిచేసాడు!—

సర్వన్యాయాల్నీ చదివినవాడికి ఒకళ్ళకి ధర్మపన్నం చెప్పే తను, ఎదటి హృదయంలో సందేహానికో తావు యిచ్చాడంటే న్యాయస్థానాల్లో వుండే ధర్మమూర్తులంతా ఈలాటిన్యాయంతోనే కీర్తిగడించారా అనిపిస్తుంది! జనబాహుళ్యంలో మాత్రం!—

ముష్టడుక్కునేవాడంటే; మూర్ఖంలో మొదటిమెట్టన్నది లోకవిదితమే—

దానికికారణం! వాడి అవయవాలు కొరుక్కుతినే ఆకలిమంటే యుక్తాయుక్తం నశింపజేస్తుంది—

కోర్టుకి వెళ్లడానికి గుమ్మంలో నిలుచున్న వెంకటేశాన్ని "బాబూ! కడుపు మండిపోతూంది! కాని డబ్బిప్పించండి!" అంటూ అర్థించాడు ఆ బికారి—

'పోరా! పోరా!! వెధవముష్టికి వేళాపాళాలేదూ...?' అంటూ తన ధర్మశాస్త్రప్రకారం ముష్టికి ఆ కాలంకాదని స్థిరీకరించాడు వెంకటేశం—

యాతనాప్రవాహంలో ఆదిఅంత్యాలగమనికనే తెలుసుకోలేని ఆ నిర్భాగ్యుడికి కాలపరిమాణంలో బికారికి ఆ సమయం కాదని తెలియడం ఎలా...???

పిపాసాపీడిత హృదయం; పురిగొల్పి మళ్ళా అడిగించింది!—'పొమ్మంటే నీకు కాదూ...?...సొమ్ము దాచపెట్టావా...? పో! పో!! మళ్ళా నోరెత్తావా జాగర్తా... ఎవరనుకున్నావో కళ్ళు తెలుసుకు మసులుకో—'

ఆకలి అలమటిస్తోంటే—నిరాశనెత్తెక్కింది! ఏమూలోనక్కి చిక్కులు పెద్దు

తూన్న ఆతని మానవశక్తుల్ని హృదయం రెచ్చగొట్టింది!—

కళ్లు తెలియని ఆవేశంతో పోపోతే ఇల్లుకట్టూ కాపురంవుంటావా? పో! పో!! అనేవాళ్లేకాని; పిలిచి అన్నంపెట్టి ఆకలి మంట చల్లార్చేవాళ్లెవరూ లేరు. నామరూపాలులేని నాలాంటి వాళ్ళందరిమీదా... యేలుబడిచేస్తే యెక్కువే అందరికీ... అంటూ నీరసంచేతగా మోసు నేలకి ఒరిగి పోతూన్నాడు ఆదరిద్రుడు—

కోపంతో పాపపుణ్యవిచక్షణ మరిచి పడిపోతూన్న ఆ నిర్భాగ్యుణ్ని పట్టుగుకొట్టాడు వెంకటేశం—

కామాంధుల కఠినకబళానికి తట్టుకోలేని ఆ అదృష్టహీనుడు అంతకన్నా ప్రియుడైన కటుకు నేలని కౌగలించుకున్నాడు—

'పొగరణిగింది ముష్టివెధవకి' అంటూ మొఖంమీద నీళ్లుజల్లి స్పృహవచ్చాక అణా చేతిలోపెట్టి ఆసుపత్రికి, బండి కట్టించాడు! వెంకటేశం—

ఈదృశ్యం చూసిన నాకు కొట్టి డబ్బివ్వడం, యిదే ధర్మమా అని సంశయం కలిగింది!


## సంజీవి టానిక్

శరీరంలో కావలసిన చేవ, సత్తువ, మంచి రక్తం, పటుత్వం, ఉత్సాహం యిచ్చే అమృతవాహిని. జీవితంలో మనిషికి సహజంగ వుండవలసిన అందం, ఆరోగ్యం, బలం చేకూర్చి కాపాడుతుంది. సంజీవిటానిక్ క్షయవ్యాధులమీద కూడ అమోఘంగ పనిచేస్తుందంటే ఎంతగొప్పటానిక్ నమ్మండి; కాని ఒక సీసా వాడిచూడండి. మీకంతట మీకే విశ్వాసం కల్గుతుంది.

సంజీవిటానిక్ పెద్దసీసా రు. 6-4-0,

చిన్నది రు. 5-0-0. వి. పి. చార్జి 1 రూపాయి.

## శక్తిమయి

మీకు డబ్బు లేకపోతే ఫరవాలేదు. కాని, ఆరోగ్యం చెడిపోతేమటుకు చాలబాధపడవలసి వస్తుంది. శక్తిమయి మిమ్మల్ని సదా ఆరోగ్యవంతుల్ని, బలాఢ్యుల్ని చేసే ఉత్తమ లేహ్యం.

శక్తిమయి 20 రోజుల మందు రు. 3-0-0

40 రోజులది రు. 5-0-0. 60 రో॥కు రు. 7-0-0

వి. పి. చార్జి 12 అణాలు.

## క్షీరసాగర్.

స్త్రీలకు వచ్చే ముట్టుకుట్టు; కడుపునొప్పి, కుసుమవ్యాధి, బిడ్డలులేమి, కుష్కించిన దేహము వీటిని అద్భుతంగ నివారించును.

పెద్దబుడ్డి వెల రు. 4-0-0. చిన్నది రు. 2-4-0

వి. పి. ఛార్జి 12 అణాలు.

## అనురాగసుధ

స్త్రీపురుష ఆనందాన్నిచ్చే మందు. 60 డోసులు రు. 4-12-0. 30 డోసులు రు. 2-14-0.

గమనిక :—మీకు ఎలాంటి రోగానికైనా మందులు కావలసిన పంపబడును.

సూరజ్ ఫార్మసి, వాషర్‌మన్‌పేట, మద్రాసు, 21.

**SOORAJ PHARMACY**, Washermanpet, Madras, 21.


... No. 32 Krishnappa Naick Tank St. G. T. Madras.